

చిహ్నాలను తొలగిస్తే ప్రజా ఉద్యమమే!

సంకుచిత నిర్ణయాలపై సమరశంఖం పూరిస్తాం • కాకతీయ తోరణం, చార్మినార్ రాచరికపు గుర్తులు కాదు: కేటీఆర్

కీరవాణికి అప్పగింత చారిత్రక తప్పిదం

సినీ మ్యుజీషియన్స్ అసోసియేషన్

జూబ్లీహిల్స్, మే 28: తెలంగాణ రాష్ట్ర గీతానికి సంగీతాన్ని సమకూర్చే బాధ్యతను సినీ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణికి అప్పగించడం చారిత్రక తప్పిదమని తెలంగాణ సినీ మ్యుజీషియన్స్ అసోసియేషన్ పేర్కొన్నది. ఇది ఎంతమాత్రం సహేతుకం కాదని, తెలంగాణ అస్తిత్వానికి భంగం కలిగిస్తుందని విమర్శించింది. కవి, రచయిత అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతంగా ప్రకటించడం సంతోషించే విషయమైనా, ఈ పాటను ఇతర రాష్ట్రాల కళాకారుల గళానికి అప్పగించడం సరైన నిర్ణయం కాదని తెలిపింది.

వెయ్యేండ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలు

- 'జయ జయహే తెలంగాణ' గీతంలో ఏమున్నదో తెలుసా?
- అధికారిక గీతంలో కీర్తించి, చిహ్నంలో అవమానిస్తారా?
- కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సరిహద్దులూ చెరిపేస్తారా?
- కర్ణాటక అధికారిక చిహ్నంలోనూ రాచరికరపు గుర్తులు
- జాతీయ చిహ్నంలోనూ 'అశోకుడి' మూడు సింహాలు వాటినీ తొలగించాలా? : కేటీఆర్ ప్రశ్న

హైదరాబాద్, మే 28 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర అధికార చిహ్నం నుంచి వెయ్యేండ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలైన కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగిస్తే సహించేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు హెచ్చరించారు. రాజకీయ ఆనవాళ్లను తొలగించాలన్న కక్షతో రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని చెరిపేస్తే సహించబోమని స్పష్టం చేశారు. పౌరుషానికి ప్రతీకైన ఓరుగల్లు సాక్షిగా సంకుచిత నిర్ణయాలపై సమరశంఖం పూరిస్తామని, యావత్ తెలంగాణ సమాజాన్ని ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర చిహ్నం నుంచి కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగిస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనపై కేటీఆర్ మంగళవారం ఎక్స్ వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. వాటిని తొలగించడం అంటే తెలంగాణ చరిత్రను చేరిపేయడమేనని పేర్కొన్నారు. సీఎంది మూర్ఖపు ఆలోచన అని, రెండునాల్కల వైఖరి అని మండిపడ్డారు. రాష్ట్ర పరిపాలన పిచ్చోడి చేతిలో రాయిలాగా మారిందని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి పలు ప్రశ్నలు సంధించారు. 'మీకు కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం? చార్మినార్ చిహ్నం అంటే మీకెందుకంత చిరాకు?' అని ప్రశ్నించారు. అవి రాచరికపు గుర్తులు కావని, వెయ్యేండ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలని స్పష్టం చేశారు. వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతీకలని తెలిపారు. 'జయ జయహే తెలంగాణ' గీతంలో ఏమున్నదో తెలుసా? అని ప్రశ్నించారు. కాకతీయ కళా ప్రభల కాంతిరేఖ రామప్ప, గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే.. చార్మినార్ అని, అధికారిక గీతంలో కీర్తించి, అధికారిక చిహ్నంలో మాత్రం అవమానిస్తారా? అని నిలదీశారు. చార్మినార్ అంటే.. ఒక కట్టడం కాదని, విశ్వనగరంగా ఎదిగిన హైదరాబాద్‌కు ఐకాన్ అని గుర్తుచేశారు. కాకతీయ కళాతోరణం అంటే.. ఒక నిర్మాణం కాదని, సిరిసంపదలతో వెలుగొందిన ఈ నేలకు నిలువెత్తు సంతకమని పేర్కొన్నారు. తెలంగాణ అధికారిక చిహ్నం నుంచి వీటిని తొలగించడం అంటే తెలంగాణ చరిత్రను చెరిపేయడమేనని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెలను గాయపరచడమేనని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పాలిస్తున్న కర్ణాటక రాష్ట్ర అధికారిక చిహ్నంలోనూ రాచరికరపు గుర్తులు ఉన్నాయని, మరి వాటిని కూడా తొలగిస్తారా? అని ప్రశ్నించారు. భారత జాతీయ చిహ్నంలోనూ అశోకుడి స్థూపం నుంచి స్వీకరించిన మూడు సింహాలు ఉన్నాయని, జాతీయ పతాకంలోనూ దశాబ్దాలుగా ధర్మచక్రం ఉన్నదని, వాటి సంగతేమిటో చెప్పండని నిలదీశారు. కాకతీయుల కాలంలో నిర్మించిన చెరువులనూ పూడ్చేస్తారా? ఒకప్పుడు రాచరికానికి చిహ్నంగా ఉన్న అసెంబ్లీని కూల్చేస్తారా? అంటూ సందేహం వ్యక్తంచేశారు. ఇవాళ తెలంగాణ గుర్తులు మారుస్తామంటున్నారని, రేపు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సరిహద్దులూ చెరిపేస్తారా? అని ప్రశ్నించారు. గత పదేండ్లుగా ప్రభుత్వ అధికారిక చిహ్నంపై యావత్ తెలంగాణ సమాజం ఆమోద ముద్ర ఉన్నదని, సబ్బండ వర్ణాల మనసు గెలుచుకున్న సంతకమూ ఉన్నదని పేర్కొన్నారు.

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు: సీఎస్

హైదరాబాద్, మే 28 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నది. వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొంటారు. జూన్ 2 ఉదయం సీఎం గన్‌పార్క్‌లో అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లోని పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. సీఎస్ శాంతికుమారి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

ఆంధ్రా సంగీత దర్శకుడి పెత్తనమేంది?

- అక్కడి సంగీత దర్శకులే ఇష్టమైతే అక్కడికెళ్లి సీఎంకండి
- రేవంత్‌పై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఫైర్

హైదరాబాద్, మే 28 (నమస్తే తెలంగాణ): జయజయహే తెలంగాణ గీతానికి సంగీత దర్శకుడు కీరవాణి స్వరకల్పన చేయడానికి ఇది 'నాటు నాటు' పాట కాదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. నాటి ఆంధ్ర పాలకుల పెత్తనంపై తిరుగుబాటు బావుటా ఎగరేసిన వందలాది మంది అమరుల త్యాగాలు, నాలుగు కోట్ల మంది ప్రజల కలల ప్రతిరూపం అని మంగళవారం ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతంపై ఆంధ్రా సంగీత దర్శకుడి పెత్తనమేంది.. అంటూ ప్రశ్నించారు. తెలంగాణ వచ్చి పదేండ్లయిననా ఈ ప్రాంత కవులపై ఆంధ్ర సంగీత దర్శకుల పెత్తనం ఇంకెంతకాలమని సందేహాన్ని వ్యక్తంచేశారు. రణనినాదం, ధిక్కార స్వరమైన అందెశ్రీ ఇచ్చిన ఒరిజినల్ ట్యూన్‌తోనే గీతాన్ని యావత్తు తెలంగాణ ఆనాడు ఆలపించిందని తెలిపారు. ఉస్మానియాలో 2011 జనవరి 3న విద్యార్థి గర్జనలో లక్షలాది మంది ప్రజలు ఈ గీతాన్ని సామూహికంగా ఆలపించిన తీరు చూసుంటే రేవంత్‌రెడ్డి ఈ దుస్సాహసం చేయరని, ఆయన అక్కడ ఉండే అవకాశం లేదు కాబట్టే బహుశా ఆయనకు ఇది తెలియదని తెలిపారు. తాను ఆ రోజు అక్కడ ఉన్నందునే ఈ విషయం చెప్తున్నానని స్పష్టం చేశారు. అందెశ్రీ అమాయకుడు, నిస్సహాయుడని అందుకే మౌనంగా కూర్చున్నాడని, మీరేం చేసినా భరిస్తున్నాడని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి ధ్వజమెత్తారు. 'తెలంగాణ ప్రజలారా, జూన్ 2నాడు ఆంధ్ర సంగీతకారులు స్వరకల్పన చేసిన మన తెలంగాణ గీతాన్ని పాడుకుందామా, లేక మన ఒరిజినల్ గీతాన్నే పాడుకుందామా' అంటూ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే వెళ్లి సీఎం కండి..

ఆంధ్ర సంగీత విద్యాంసులు ఎంతగానో మీకు ఇష్టమైతే, ఆకట్టుకుంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లి అక్కడే ముఖ్యమంత్రి కావాలని రేవంత్‌రెడ్డికి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చుంటే తెలంగాణ ప్రజల భావోద్వేగాలను గౌరవించి ఈ ప్రాంతీయుల ప్రతిభను ప్రోత్సహించాలని తెలిపారు. ఉమ్మడి ఏపీలో దోపిడీ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణలో ఎన్నో తరాలు ఉద్యమాలు చేసి అనేకమంది తమ ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. జనగణమన, వందేమాతరం గేయాలకు ట్యూన్ ఇచ్చింది హాలీవుడ్ దర్శకులు కాదనే విషయాన్ని ఆయన గుర్తుచేశారు. టాలీవుడ్ వేరు తెలంగాణ ఉద్యమం వేరని ఆయన పేర్కొన్నారు. టాలీవుడ్ వినోదం కోసమని కానీ తెలంగాణ గీతం అనేది తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ఈ ప్రాంత ప్రజల హృదయాలందరినీ ఒక చోట చేర్చిన భావోద్వేగాల గేయమని పేర్కొన్నారు.

1న గన్‌పార్క్ నుంచి కొవ్వొత్తుల ర్యాలీ

- హాజరుకానున్న బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్
- 2న తెలంగాణభవన్‌లో జెండా ఆవిష్కరణ
- 3న జిల్లా కేంద్రాల్లో సేవా కార్యక్రమాలు
- మూడ్రోజులు ఘనంగా దశాబ్ది వేడుకలు
- ప్రకటించిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, మే 28 (నమస్తే తెలంగాణ): భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రకటించింది. మూడు రోజులపాటు తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ ఉత్సవాలను వైభవంగా జరుపనున్నట్టు వెల్లడించింది. బీఆర్ఎస్ కార్యక్రమాల వివరాలను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు మంగళవారం ప్రకటించారు. తెలంగాణ అంటే కేసీఆర్, టీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. దశాబ్దాల స్వరాష్ట్రం కలను సాకారం చేసిన పార్టీగా, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి, అనేక పోరాటాలు త్యాగాలతో తెలంగాణ సాధించుకున్న కేసీఆర్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు తలపెట్టిన కార్యక్రమాలను విజయవంతం చేద్దామని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను ఎక్కడికక్కడ ఘనంగా నిర్వహించాలని సూచించారు. బీఆర్ఎస్ నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ పాల్గొనాలని కేటీఆర్ ఆహ్వానించారు.

మూడు రోజుల కార్యక్రమాలు

- జూన్ 1వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటలకు గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అమరజ్యోతి వరకు తెలంగాణ అమరవీరులకు నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతారు. ఆయనతోపాటు పెద్దఎత్తున తెలంగాణ ఉద్యమకారులు, ప్రజలు కూడా పాల్గొననున్నారు.
- జూన్ 2వ తేదీ ఆదివారం బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో ఆవిర్భావ దినోత్సవ సంబరాలను పార్టీ నిర్వహించనున్నది. ఉదయం 9:30కి జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఎగురవేస్తారు. ఆ తర్వాత పార్టీ శ్రేణుల సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు.
- జూన్ 3వ తేదీ సోమవారం జిల్లాల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశాలు, పార్టీ జెండా ఆవిష్కరణ, అనంతరం పండ్ల పంపిణీ, ఆహార పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. పార్టీ ప్రకటించిన కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా చూడాలని, దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

నర్బడ జెమ్స్ అండ్ జ్యూయలరీ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 3-6-291/4/B, 2వ అంతస్తు, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500029.
ఫోన్: +91-40-4850411, E-మెయిల్: comsec@narbadajewellery.com
వెబ్‌సైట్: www.narbadajewellery.com; CIN: L01222TG1992PLC014173

31 మార్చి, 2024తో ముగిసిన త్రైమాసికానికి మరియు సంవత్సరానికి స్టాండ్‌అలోన్ ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాల ఎక్స్‌ట్రాక్ట్ (రూ.లక్షలలో)

క్ర. సం.	వివరాలు	31-03-2024తో ముగిసిన త్రైమాసికం కొరకు	31-03-2024తో ముగిసిన సంవత్సరం కొరకు	31-03-2023తో ముగిసిన త్రైమాసికం కొరకు	31-03-2023తో ముగిసిన సంవత్సరం కొరకు
1	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	928.24	8462.07	1916.83	9356.42
2	కాలానికి నికర లాభం/ (నష్టం) (పన్ను, అసాధారణ మరియు/ లేదా అసాధారణ ఐటమ్‌లకు ముందు)	(303.39)	688.30	(67.89)	469.42
3	పన్నుకు ముందు కాలానికి నికర లాభం/ (నష్టం) (అసాధారణ మరియు/ లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత)	(303.39)	688.30	(67.89)	469.42
4	పన్నుకు తరువాత కాలానికి నికర లాభం /(నష్టం) (అసాధారణ మరియు/లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత)	(233.53)	508.48	(45.93)	355.17
5	కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [కాలానికి లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగినది]	(233.53)	508.48	(45.93)	355.17
6	ఈక్విటీ వాటా మూలధనం	2115.73	2115.73	2115.73	2115.73
7	గత సంవత్సరానికి ఆడిట్‌చేసిన బ్యాలన్స్ షీట్‌లో చూపిన విధంగా ఇతర ఈక్విటీ (రివాల్యుయేషన్ రిజర్వు మినహా)	-	2845.40	-	2336.92
8	షేర్‌కు ఎర్నింగ్స్ (కొనసాగుతున్న, నిలిపివేసిన కార్యకలాపాల కొరకు) - బేసిక్ : డైల్యూటెడ్:	(1.10) (1.10)	2.40 2.40	(0.22) (0.22)	1.72 1.70

గమనిక:

1) ఈ ఆర్థిక ఫలితాలు సంబంధిత మధ్య కాలీన ఆర్థిక సమాచారం నుండి సంకలనం చేయబడినవి. ఇవి కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద పేర్కొన్న విధంగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (Ind AS)లోని రికగ్నిషన్ అండ్ మెజర్‌మెంట్ ప్రిన్సిపల్స్, సవరించబడిన విధంగా, దాని క్రింద జారీచేసిన సంబంధిత నియమాలతో చదువబడే మరియు భారత దేశంలో సాధారణంగా అంగీకరించే ఇతర అకౌంటింగ్ ప్రిన్సిపల్స్ ప్రకారం తయారు చేయబడినవి. ఈ ఆర్థిక ఫలితాలు SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని అవశ్యకతలకు అనుగుణంగా మరియు వాటిలోని ప్రకటించు అవశ్యకతలను పాటిస్తూ తయారు చేయబడినవి. మార్చి 31, 2024తో ముగిసిన సంవత్సరానికి ఆర్థిక ఫలితాలు కంపెనీ యొక్క స్టాట్యుటరీ ఆడిటర్లచే ఆడిట్ చేయబడినవి.

2) కంపెనీ యొక్క చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ IND AS 108, 'ఆపరేటింగ్ సెగ్మెంట్' ద్వారా పేర్కొన్న విధంగా చీఫ్ ఆపరేటింగ్ డెసిషన్ మేకర్ (CODM)గా గుర్తించబడినారు. కంపెనీ ఒక సెగ్మెంట్‌లోనే ఆపరేట్ అవుతున్నది. ఆప్రకారం సెగ్మెంట్ సమాచారం విడిగా తెలుపబడలేదు.

3) పై స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే పరిశీలించబడినవి మరియు సిఫార్సు చేయబడినవి. తరువాత 28-05-2024న నిర్వహించిన వారి సంబంధిత సమావేశాలలో కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి. స్టాట్యుటరీ ఆడిట్ నిర్వహించారు మరియు ఆర్థిక స్టేట్‌మెంట్లపై మార్పుచేయని అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు.

4) సంబంధిత గత సంవత్సరానికి సంఖ్యలు ప్రస్తుత ఫలితాలతో వాటిని పోల్చుటకు అవసరమైనచోట రీ-గ్రూప్ చేయబడినవి/ రీ-క్లాసిఫై చేయబడినవి.

5) మార్చి 31, 2024 & మార్చి 31, 2023తో ముగిసిన త్రైమాసికంలోని సంఖ్యలు పూర్తి ఆర్థిక సంవత్సరం కొరకు ఆడిట్‌చేసిన సంఖ్యలు మరియు 31-12-2023 మరియు 31-12-2022న ముగిసిన తొమ్మిది నెలల కాలానికి ప్రచురించిన సంఖ్యల మధ్య బ్యాలన్సింగ్ సంఖ్యలు.

డైరెక్టర్ల బోర్డు తరపున
సం/-
సంజయ్ కుమార్ సంఘి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00629693

ప్రదేశం: హైదరాబాద్
తేది: 28-05-2024

నెహ్రూది కూడా 'రాచరికమేనా'

మొదటిపేజీ తరువాయి...

విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చారిత్రక, వారసత్వ కట్టడాలు, పట్టణాలు, వీధుల పేర్ల విషయంలో ఇంతకాలం కాంగ్రెస్ పార్టీ అనుసరించిన వైఖరికి భిన్నంగా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. 'నెహ్రూ హయాంలోనే రూపుదిద్దుకున్న భారతదేశ జాతీయ చిహ్నంలోని అశోక చక్రవర్తి నిర్మించిన సారనాథ్ స్థూపం నుంచి సేకరించిన ధర్మచక్రం, నాలుగు సింహాలు రాచరికాలానికి చెందినవి కావా? ఇందుకు నెహ్రూతోపాటు తొలితరం జాతీయ నేతలను తప్పుబట్టడం సబబేనా? భారతదేశ పతాకాన్ని రాజ్యాంగ సభ ఆమోదించక ముందే, నెహ్రూ తన కారు బాయ్‌నెట్‌పై అశోకచక్రం ఉన్న త్రివర్ణ పతాకాన్ని కట్టుకుని తిరగడం కూడా రాచరిక పోకడేనా?' అనే ప్రశ్నలకు సమాధానం చెప్పుకోవాల్సిన విపత్కర పరిస్థితిని కాంగ్రెస్ పార్టీకి తీసుకొచ్చిన ఖ్యాతి రేవంత్‌రెడ్డికే దక్కుతున్నది. జాతీయ చిహ్నమే కాదు మన ఇరుగు-పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ తదితర రాష్ట్ర చిహ్నాల్లో కూడా ఆయా రాష్ట్రాల చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రాచీన కట్టడాలకు ప్రాధాన్యం కల్పించారు. ఆ చిహ్నాలను రూపొందించిన కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నాయన్న విషయాన్ని సైతం రేవంత్‌రెడ్డి విస్మరిస్తుండటం గమనార్హం.

వీధి బాగోతాలు ఇన్నిన్ని కాదయ్యా!

ఢిల్లీలోని వీధుల పేర్లు, వివిధ పట్టణాల పేర్లు మార్చాలనే డిమాండ్లతో విద్వేషాలు రెచ్చగొట్టడం బీజేపీకి పరిపాటి. మొఘల్ చక్రవర్తుల పేర్లతో ఉన్న వీధుల పేర్లను తొలగించాలంటూ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌కి సైతం బీజేపీ నేతలు లేఖలు రాశారు. ఆయా పేర్ల మార్పును కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా తప్పుబట్టారు. ఇలాంటి డిమాండ్ల వెనుక దేశ చరిత్రను మార్చే కుట్ర దాగి ఉన్నదంటూ కాంగ్రెస్ నేతలు వాదిస్తూ వస్తున్నారు. మొఘల్ పాలకుల పేర్లతో ఢిల్లీలో ఉన్న తుగ్లక్‌రోడ్, బాబర్ లేన్, ఔరంగజేబు లేన్, హుమాయూన్ రోడ్, అక్బర్ రోడ్ పేర్లు మార్చాలని బీజేపీ డిమాండ్ చేసినప్పుడల్లా ఇవి ముస్లింల పట్ల ద్వేషంతో చేస్తున్న డిమాండ్స్ అని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చార్మినార్ రాచరిక చిహ్నమంటూ దానిని రాష్ట్ర చిహ్నం నుంచి తొలగించే కుట్ర వెనుక మత విద్వేషం దాగి లేదా? అని నెటిజన్లు రేవంత్ సర్కార్‌ను సూటిగా ప్రశ్నిస్తున్నారు. అక్బర్, లోధి, సఫ్దర్‌జంగ్, తుగ్లక్.. ఇలాంటి చక్రవర్తులంతా ప్రజాస్వామిక నేతలైపోయారా? చార్మినార్ నిర్మించిన కుతుబ్‌షాహీలు, కాకతీయులు మాత్రమే రాచరికపాలన చేశారా? అని సోషల్ మీడియాలో తప్పుబడుతున్నారు.



సాంస్కృతిక వైభవాన్ని తొలగిస్తారా?

మత సామరస్యానికి సంకేతంగా ఉన్న చార్మినార్‌ను రాష్ట్ర చిహ్నంలోంచి చెరిపేయడం వెనుక కాంగ్రెస్ పాపాలను కడిగేసే కొత్త కోణం ఉన్నదేమోనని పాతబస్తీ పెద్దలు సెటైర్లు వేస్తున్నారు. చార్మినార్ అనేది నిన్నటి గాయాలకే కాదు శతాబ్దాల దక్కన్ వైభవానికి చిహ్నం. కళలు, కవనం ప్రవహించిన చరిత్రకు సాక్షి. అలాంటి సాంస్కృతిక వైభవాన్ని తీసేస్తానంటే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోవాలా? భారతీయుల నిర్మాణ కౌశలానికి నిలువెత్తు రూపం రామప్ప. నీటిలో తేలియాడే అక్కడి ఇటుకల రహస్యం ఇప్పటికీ ఎవ్వరూ కనిపెట్టలేకపోయారు. ఆ వైభవానికి తాము వారసులమని తెలంగాణ బిడ్డలు గర్వంగా చెప్పుకుంటుంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం అందుకు భిన్నంగా ఆలోచిస్తుండటం విస్మయం కలిగిస్తున్నది. హైదరాబాద్ నాంపల్లిలోని పబ్లిక్‌గార్డెన్ నిజాంల కాలంనాటిదే. అందులోని జూబ్లీహాల్ ఉస్మాన్ అలీఖాన్ దర్బార్‌గా కొనసాగింది. ఆయన అధికారం చేపట్టిన పాతికేండ్ల వేడుకల సందర్భంగా జరిగిన జూబ్లీ సెలబ్రేషన్స్‌కి ఆ కట్టడం చారత్రక సాక్ష్యంగా ఉన్నది. ఆనాటి దర్బార్‌లో శాసనమండలి సమావేశాలు నిర్వహిస్తున్నారు. నాడు నిజాం నవాబు విందులు ఏర్పాటు చేసినట్టే, నేడు మన ప్రభుత్వం కూడా జూబ్లీహాలులో అధికారిక విందులు ఏర్పాటుచేస్తున్నది. రాచరికపు ముద్రలు వేసి వీటిని పక్కనబెట్టగలమా? ముస్లిం పాలకుల పేర్లతో ఉన్న పట్టణాలు, వీధుల పేర్ల మార్పు అంశాన్ని బీజేపీ ముందుకు తెచ్చినప్పుడల్లా.. 'తాము చేసింది చెప్పుకోవడానికి ఏమీ లేకనే ఇలా ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారు' అని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తుంటారు. కాంగ్రెస్ నేతలు కూడా తాము ప్రజలకు ఇచ్చిన హామీల నుంచి దృష్టి మళ్లించేందుకే రాచరికపు వివాదాన్ని తెర మీదకు తెస్తున్నారా? అనే సందేహాలూ వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ దేశాలు కూడా భారతదేశంలాగే తమ చిహ్నాల్లో అనేక చారిత్రక కట్టడాలను చిహ్నంగా ఎంచుకున్నాయి. ప్రజాస్వామిక ప్రభుత్వాలు ఏర్పడినా నాటి రాజులు నిర్మించిన కట్టడాల్లోని నిర్మాణ విశిష్టతలు, సాంస్కృతిక అస్తిత్వానికి చిహ్నాలుగా వాటిని గుర్తించారు. గౌరవించారు. భారతదేశ ప్రథమ ప్రధాని నెహ్రూ చేసింది కూడా అదే. రేవంత్‌రెడ్డి తెలుసుకోవాల్సిన చరిత్ర ఇది. మొత్తానికి రేవంత్‌రెడ్డి వ్యవహార శైలి ఆయనలోని చారిత్రక అజ్ఞానానికి అద్దం పడుతున్నది.

రాష్ట్రం పేరు	చిహ్నం	ఏ రాజవంశీయుల గుర్తు
తమిళనాడు	శ్రీవిల్లిపుతూర్ ఆండాల్ దేవాలయం	పాండ్యులు
కర్ణాటక	గండభేరుండాలు, గజకేసరులు	హొయసలులు
ఒడిశా	కోణార్క్ సూర్య దేవాలయంలోని అశ్వం	కళింగ వంశీయులు
ఆంధ్రప్రదేశ్	కలశం, ధర్మచక్రం	వేదాల నుంచి, బౌద్ధమతం నుంచి
గుజరాత్	మూడుసింహాలు, అశోకచక్రం	మౌర్యులు
దేశం పేరు	**చిహ్నం**	**ఏ రాజవంశీయుల గుర్తు**
ఇండియా	మూడుసింహాలు, అశోకచక్రం	మౌర్యులు
స్పెయిన్	స్పెయిన్ రాయల్ క్రౌన్, పిల్లర్స్ ఆఫ్ హెర్క్యులస్	రోమన్ చక్రవర్తులు
బ్రిటన్	రాయల్ కోట్ ఆఫ్ ఆర్మ్స్	కింగ్‌జార్జ్ వంశీయులు
కంబోడియా	కింగ్‌డమ్ ఆఫ్ కంబోడియా	బౌద్ధమతం
బెల్జియం	కోట్ ఆఫ్ ఆర్మ్స్ ఆఫ్ బెల్జియం	హోలీ రోమన్ చక్రవర్తులు

ఢిల్లీలోని రోడ్ల పేర్లు

- అక్బర్ రోడ్డు: మూడో మొఘల్ రాజు
- లోధి రోడ్డు: ఢిల్లీ సుల్తాన్‌ల ఆఖరి రాజవంశం
- సఫ్దర్ జంగ్ రోడ్డు: అవాద్ నవాబు
- షాజహాన్ రోడ్డు: మొఘల్ ఐదో రాజు
- తుగ్లక్ రోడ్డు: ఢిల్లీ సుల్తాన్
- బహదూర్‌షా జఫార్ మార్గ్: ఆఖరి మొఘల్ రాజు

ఉదయ్ జ్యూయలరీ ఇండస్ట్రీస్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 3-6-291/4/A, 1వ అంతస్తు, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500029.
ఫోన్: +91-40-48538411, E-మెయిల్: info@udayjewellery.com,
వెబ్‌సైట్: www.udayjewellery.com; CIN: L74900TG1999PLC080813

31 మార్చి, 2024తో ముగిసిన త్రైమాసికానికి మరియు సంవత్సరానికి స్టాండ్‌అలోన్ ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాల ఎక్స్‌ట్రాక్ట్ (రూ.లక్షలలో)

క్ర. సం.	వివరాలు	31-03-2024తో ముగిసిన త్రైమాసికం కొరకు	31-03-2024తో ముగిసిన సంవత్సరం కొరకు	31-03-2023తో ముగిసిన త్రైమాసికం కొరకు	31-03-2023తో ముగిసిన సంవత్సరం కొరకు
1	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	4195.54	17408.94	4516.19	17828.14
2	కాలానికి నికర లాభం/ (నష్టం) (పన్ను, అసాధారణ మరియు/ లేదా అసాధారణ ఐటమ్‌లకు ముందు)	33.06	1189.19	291.59	1283.73
3	పన్నుకు ముందు కాలానికి నికర లాభం/ (నష్టం) (అసాధారణ మరియు/ లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత)	33.06	1189.19	291.59	1283.73
4	పన్నుకు తరువాత కాలానికి నికర లాభం /(నష్టం) (అస